క్లుప్తంగా

భవన నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

గోకవరం: కొత్తపల్లి గ్రామాల్లో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వాసుపత్రి, విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు మంగళవారం పరిశీలించారు. గ్రామంలో ప్రభుత్వాసుపత్రి, విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి ఇటీవల శంకుస్థాపన చేశారు. ప్రస్తుతం పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఈ నిర్మాణాలను ఆయన పరిశీలించిన అనంతరం పనులు జరుగుతున్న తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనుల్లో నాణ్యత లోపించకూడదన్నారు. నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఆయన జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి బాబు, సీనియర్ నాయకుడు సుంకర వీరబాబు, వైస్ ఎంపీపీ మడికి మైనర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్తుల నిరసన

బిక్కవోలు: మండలంలోని కాపవరం గ్రామంలో ఉన్న మూడు పౌల్ట్రీల ద్వారా ఈగలు ఎక్కువ వస్తున్నాయంటూ సర్పంచ్ సత్యంశెట్టి వెంకటరమణ ఆధ్వర్యంలో గ్రామస్తులు మంగళవారం నిరసన తెలిపారు. అనంతరం ఈగల నివారణకు చర్యలు చేపడతామని పౌల్ట్రీల యాజమాన్యం హామీ ఇవ్వడంతో నిరసన విరమించినట్లు సర్పంచ్ వెంకటరమణ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మార్శెళ్ల భీష్ముడు, ఉపసర్పంచ్ పోసిన గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రోశయ్య జయంతి


ర్యాలీ చేస్తున్న ఆర్యవైశ్యులు

సీతానగరం: మండల కేంద్రమైన సీతానగరంలో మంగళవారం మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతిని ఘనంగా నిర్వహించారు. సీతానగరం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయం నుంచి బైక్ ర్యాలీ చేశారు. అనంతరం పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

రంగంపేట: అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందినట్టు ఎస్‌ఐ టి.రామకృష్ణ తెలిపారు. మంగళవారం రాత్రి ఆయన తెలిపిన వివరాల ప్రకారం రంగంపేట మండలం సింగంపల్లి గ్రామానికి చెందిన యానాల సత్తిబాబు(48) కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ నెల 3వ తేదీ ఉదయం 10 గంటలకు కుటుంబ సభ్యులతో బయటకి వెళ్లి వస్తానని చెప్పి తిరిగి రాలేదు. మంగళవారం సాయంత్రం 4 గంటలకు మామిడి తోటలో విగతజీవిగా కనిపించాడు. స్థానికుల సమాచారంతో మృతదేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ రామకృష్ణ చెప్పారు.

పేకాడుతున్న ఐదుగురి అరెస్ట్

సీతానగరం: మండలంలోని రఘుదేవపురం శివారున ఉన్న పామాయిల్ తోటలో పేకాటాడుతున్న ఐదుగురిని అరెస్ట్ చేశామని ఎస్సై కె.చిరంజీవి మంగళవారం తెలిపారు. వారి నుంచి రూ. 5,840 స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితులపై కేసు నమోదు చేశామని, వారిని కోర్టులో హాజరుపర్చుతామన్నారు.

ట్రాలీని ఢీకొన్న ఆర్టీసీ బస్సు

- డ్రైవర్‌కు గాయాలు
- ప్రయాణికులు సురక్షితం


ఘటనా స్థలంలో బస్సు, ట్రాలీ

రాజానగరం: జాతీయ రహదారిపై గైట్ కాలేజీ సమీపంలో ఆగిన ట్రాలీని వెనుక నుంచి ఆర్టీసీ బస్సు ఢీకొంది. ఈ ఘటనలో బస్సు డ్రైవర్‌కు గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే.. మంగళవారం రాజమహేంద్రవరం నుంచి కాకినాడకు స్టోన్స్ లోడుతో వెళుతున్న ట్రాలీ బ్రేకులు అకస్మాత్తుగా ఫెయిల్ అయ్యాయి. దీంతో ఆ ప్రాంతంలో నిలిపి వేశారు. అదే సమయంలో రాజమహేంద్రవరం నుంచి కాకినాడకు వెళ్తున్న నాన్‌స్టాప్ ఆర్టీసీ బస్సు వేగంగా వచ్చి వెనుక నుంచి ట్రాలీని ఢీకొంది. ఈ ఘటనలో బస్సు డ్రైవర్‌కి స్వల్పగాయాలయ్యాయి. బస్సులోని 50 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. స్థానిక పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

9న పుస్తకావిష్కరణ

సీటీఆర్ఐ: తాను రచించిన మనసున ఉన్నది పుస్తకావిష్కరణ కార్యక్రమం ఈనెల తొమ్మిదో తేదీన స్థానిక ధర్మంచర హాల్లో జరుగుతుందని రచయిత శ్రీపాద శ్రీనివాసు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ప్రకటన విడుదల చేశారు. తన బాల్య స్నేహితుల సమక్షంలో, తనకు చదువు చెప్పిన మున్సిపల్ టౌన్ హైస్కూల్ ఉపాధ్యాయులతో ఈ ఆవిష్కరణ జరుగుతుందన్నారు. తాను రచించిన గుండె చప్పుళ్లు, చట్టసభల్లో గోదావరి గళం పేరుతో రచించిన రెండు పుస్తకాలు విమర్శకుల నుంచి ప్రశంసలు అందుకున్నాయన్నారు.

అందంగా.. ఆహ్లాదంగా..

- ఆకట్టుకుంటున్న రావుల చెరువు పార్కు
- ప్రక్షాళన అనంతరం సుందరంగా మారిన చెరువు
- ఎన్నికల హామీని నెరవేర్చిన ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

రాజానగరం: రెండున్నర దశాబ్దాలుగా ఏవిధమైన ప్రక్షాళనకు నోచుకోకుండా పాలకుల నిర్లక్ష్యానికి గురై పూర్తిగా పనికిరాకుండా పోయిన స్థానిక రావుల చెరువును సర్వాంగ సుందరంగా అభివృద్ధి పర్చారు. చెరువు గట్టుపై పడమట వైపున ఏర్పాటు చేసిన పార్కు ఆహ్లాదపరుస్తోంది. ఎన్నికల్లో తాను గెలుపొందితే వెంటనే రావుల చెరువును అభివృద్ధి చేయిస్తానంటూ స్థానిక ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా ఇచ్చిన హామీని నెరవేర్చుకున్నారు. దీనిపై స్థానికులు అభినందనలు తెలియజేస్తున్నారు.

300 ఏళ్ల చరిత్ర

రాజానగరం ఆవిర్భావానికి ప్రధాన కారణంగా చెప్పుకునే రావుల చెరువుకు సుమారు 300 ఏళ్ల చరిత్ర ఉంది. రాజులు రాజ్యాలను ఏలే రోజుల్లో రాజమహేంద్రవరం నుంచి కప్పం వసూలు కోసం పెద్దాపురం సంస్థానానికి జమీందార్ శ్రీరాజా కాండ్రేగుల జగన్నాథరావు బహదూర్ పంతులు వెళ్లివస్తుండేవారట. అప్పట్లో ఇది ఒక దట్టమైన అటవీ ప్రాంతంగా ఉండేది. దారి మధ్య దప్పిక తీర్చుకునేందుకు ఒక కొలను వద్ద గుడారం వేసి, కొంతసేపు ఆయన సేద తీరేవారని చరిత్ర చెబుతోంది. ఆ కొలనులో నీరు స్వచ్ఛంగా, మంచి రుచితో ఉండేదట. దానికి ముగ్ధుడైన ఆ దివానం ఇక్కడ ఒక గ్రామాన్ని ఏర్పాటు చేస్తే బాగుంటుందనే ఆలోచనకు రావడం, వెనువెంటనే చెరువుకు ఎదురుగా ఒక అగ్రహారాన్ని ఏర్పాటు చేయడంతో దానికి రాజానగరం పేరు పెట్టారు. ఎగువన రాజగోపాలస్వామి, రాజలింగేశ్వరస్వామి ఆలయాలను నిర్మించారు. కొద్ది దూరంలో రోడ్డును ఆనుకుని తన పేరుతో ఒక అన్నదాన సత్రాన్ని బాటసారుల కోసం నిర్మించారు.


పార్కులో పిల్లల కోసం ఏర్పాటు చేసిన ఆట వస్తువులు

15 గ్రామాలకు ఆధారం

రావుల చెరువు నీటిని రాజానగరంతో పాటు పరిసరాల్లోని మరో 15 గ్రామాల ప్రజలు తీసుకువెళ్లేవారు. కాలక్రమేణా ఎక్కడిక్కడే బోర్లు పడటంతో పరిసర గ్రామస్తుల నీటి వాడకం తగ్గినా, రాజానగరం వాసులకు ఈచెరువు నీరే శరణ్యమైంది. ఇందుకు ప్రధాన కారణం ఇక్కడ బోర్లు పడవు, వేసినా ఎక్కువ లోతుకు వెళ్లాలి, అప్పుడు కూడా సల్ఫర్ వాటర్ వస్తుండటంతో వేసిన బోర్లు కూడా ఎందుకు పనికి రాకుండా పోయాయి. ఈ నేపథ్యంలో రాజానగరంతోపాటు శివారు గ్రామాలుగా ఉన్న శ్రీరామనగర్, సూర్యారావుపేట వాసులకు కూడా రావుల చెరువు నీరు తప్పని సరైంది. ఇదే సమయంలో చెరువు గట్టు పరిసరాలు కలుషితమవడం, వర్షాలకు ఎగువ నుంచి వచ్చి చేరే ముంపు నీరు మలినాలతో కూడి ఉండటంతో చెరువు పూర్తిగా పాడై బురదగా తయారైంది.



పార్కులో చెరువు గట్టున ఏర్పాటుచేసిన సెల్ఫీ పాయింట్

పూర్వ వైభవం

రాజానగరం నియోజకవర్గ కేంద్రంగా ఏర్పడిన తరువాత వరుసగా రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన పెందుర్తి వెంకటేష్ ఈ చెరువును అదిగో బాగు చేస్తా, ఇదిగో బాగుచేస్తానంటూ జనానికి సినిమామా చూపించారు. ఈ తరుణంలో 2019 ఎన్నికలలో జక్కంపూడి రాజా రావుల చెరువు అభివృద్ధిపై హామీ ఇవ్వడమే కాకుండా గెలుపొందిన వెంటనే ఏర్పాటు చేసిన అధికారుల తొలి సమావేశంలోనే చెరువు అభివృద్ధి గురించి ప్రస్తావించి, కార్యచరణకు శ్రీకారం చుట్టారు. రావుల చెరువుకు పూర్వ వైభవం తీసుకువచ్చారు.

కొత్త కళ

రావుల చెరువులో పేరుకు పోయిన మలినాలను తీసి పారేయడంతోపాటు గట్టును కూడా అభివృద్ధి చేయడంతో చెరువుకు కొత్త కళవచ్చింది. గట్టు చుట్టూ రాతితో పటిష్ట పరిచి, అవసరమైన చోట పాంచాలను కూడా నిర్మించారు. అంతేకాక సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం వైపు పార్కులో 'ఐ లవ్ రాజానగరం' పేరుతో ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ ఆకట్టుకుంటుంది. దీనిలో వ్యాయామం చేసేందుకు కూడా జిమ్ కూడా ఏర్పాటు చేశారు.

అభివృద్ధి చేశారు



చెరువు గట్టును బాగా అభివృద్ధి చేశారు. ముఖ్యంగా ఇక్కడ ఏర్పాటు చేసిన పార్కు పిల్లలను ఎంతగానో ఆకట్టుకుంటోంది. ప్రతి రోజు స్కూలు నుంచి వచ్చిన వెంటనే ఇక్కడకు తీసుకువెళ్లాలని మారాం చేస్తున్నారు. పార్కులో ఉన్న ఉయ్యాల, జారుడు బల్ల ఆకర్షిస్తున్నాయి.

– సుశీల, గృహిణి, రాజానగరం

పిల్లల సందడి



ఒకప్పటి రావుల చెరువుకు, ఇప్పటి చెరువుకు అసలు సంబంధమే లేదన్నట్టుగా చాలా బాగా అభివృద్ధి జరిగింది. సాయంత్రం వేళలో చెరువు గట్టున ఉన్న పార్కు పిల్లలు, పెద్దలతో ఎంతో సందడిగా ఉంటుంది. ఇక్కడకు వచ్చిన కూర్చుంటే ఎంతో విశ్రాంత లభిస్తోంది.

– కనకదుర్గ, స్కూల్ టీచర్, రాజానగరం

షాదీఖానా నిర్మాణానికి రూ.70 లక్షలు

- ఫలించిన ఎమ్మెల్యే జక్కంపూడి రాజా కృషి
- జీవో జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం



సీతానగరం: ఎమ్మెల్యే జక్కంపూడి రాజా కృషితో సీతానగరం మండలం ఇనుగంటి వారిపేటలో షాదీఖానా, ఉర్దూ ఘర్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.70 లక్షలు మంజూరు చేసింది. ఈ మేరకు మంగళవారం జీవో జారీ చేసింది. ముస్లిం, మైనార్టీల సంక్షేమానికి, అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పలు పథకాలు అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా నియోజకవర్గంలో పలు మసీదులు, ముస్లిం శ్మశాన వాటికలకు ప్రహరీలు నిర్మించారు. రఘుదేవపురంలోని శ్మశాన వాటికను మెరక చేశారు. రాజానగరంలో ప్రహరీ నిర్మించారు. రాధేయపాలెంలో ప్రధాన రహదారి నుంచి మసీదులకు చేరుకోవడానికి వీలుగా రోడ్డు నిర్మించారు. నియోజకవర్గంలో వివిధ నిర్మాణాలకు సుమారు రూ. కోటి విలువైన ప్రతిపాదనలను ప్రభుత్వానికి ఎమ్మెల్యే రాజా సమర్పించారు. నియోజకవర్గంలోని మసీదుల్లో ఇమామ్, మౌజన్లకు గౌరవ వేతనం అందించడానికి ఎమ్మెల్యే రాజా కృషి చేశారు. కోవిడ్ సమయంలో పేద ముస్లింలకు జక్కంపూడి రామ్మోహనరావు ఫౌండేషన్, వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో నిత్యావసరాలు అందించారు.

ముఖ్యమంత్రి జగన్‌ది సుపరిపాలన

- ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి
- లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాల అందజేత

బిక్కవోలు: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి లబ్ధిదారులు కార్యాలయాల చుట్టూ తిరిగే పనిలేకుండా సంక్షేమ పథకాలు ఇంటి ముంగిటకే చేరుస్తూ సుపరిపాలన అందిస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. మంగళవారం కొమరిపాలెంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అన్ని వర్గాల ప్రజలు లబ్ధి పొందుతున్నారన్నారు. అర్హులకు ప్రభుత్వ పథకాలు వర్తింపజేస్తూ వారు కోరిన సర్టిఫికెట్లను అందజేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ కొవ్వూరి జ్యోతిర్మయి, సర్పంచ్ వాసంశెట్టి రవికుమార్, ఉపసర్పంచ్ కొవ్వూరి సత్యనారాయణ, వైఎస్సార్ సీపీ మండల జేసీఎస్ కన్వీనర్ బొడ్డు ముత్యాలరావు, తహసీల్దార్ పోసిబాబు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని ఇలపల్లి గ్రామంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో లబ్ధిదారులకు 1,357 ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో జేఏ ఝాన్సీ, సర్పంచ్ లొల్లం భద్రం తదితరులు పాల్గొన్నారు.

సురక్షను సద్వినియోగం చేసుకోవాలి

రంగంపేట: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ సభ్యుడు పేపకాయల రాంబాబు అన్నారు. మంగళవారం పెదరాయవరం, కోటపాడు గ్రామాల్లో సచివాలయాల వద్ద ఆయా గ్రామాల సర్పంచ్‌లు బరగటి సుజాత, గవరసాని లక్ష్మీదుర్గల ఆధ్వర్యంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమాల్లో రాంబాబు పాల్గొన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కొల్లాటి ఇజ్రాయిల్, అనపర్తి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మాచిన గోవిందు, మండల పరిషత్ విప్ సుంకర అప్పారావు, వైఎస్సార్‌సీపీ మండల ప్రధాన కార్యదర్శి మేడిశెట్టి రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు న్యాయం

మధురపూడి: జగనన్న సురక్ష కార్యక్రమంతో అర్హులందరికీ న్యాయం జరుగుతోందని రాజమహేంద్రవరం ఆర్డీఓ చైత్రవర్షిణి అన్నారు. కోరుకొండ మండలంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమాల్లో ఆమె పాల్గొన్నారు. బొల్లెద్దుపాలెం, కణుపూరు సచివాలయాల్లో 7 రోజుల్లో 3,628 టోకెన్లు జనరేట్ చేసి, 3,597 సర్వీస్ రిక్వెస్ట్‌లు పూర్తి చేశారు. దీనిలో భాగంగా 11 రకాల సర్టిఫికెట్లు లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కర్రి నాగేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ నక్కా రాంబాబు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ అడపా కనకరాజు, కో కన్వీనర్ గణేశుల నాగేశ్వరరావు, సర్పంచుల సమాఖ్య మండలాధ్యక్షుడు కడియాల పాపారావు, తహసీల్దార్ పాపారావు, ఎంపీడీఓ పీఎస్ నరేష్‌కుమార్ పాల్గొన్నారు.

సీతానగరం: జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఘంటా శ్రీనివాస్, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కోండ్రపు ముత్యాలు, పార్టీ నాయకులు వలవల వెంకట్రాజు మంగళవారం సీతానగరంలో పర్యటించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాలను అందుతున్న తీరును తెలుసుకున్నారు. వివిధ సర్టిఫికెట్లు అవసరమైన వారి నుంచి దరఖాస్తులు స్వీకరించారు. వలవల సత్తిబాబు, కోండ్రపు శ్రీను పాల్గొన్నారు

ప్రజల ముంగిటకే సేవలు

రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ముంగిటకే పలు సేవలు తీసుకు వచ్చిందని ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న అన్నారు. ముగ్గళ్లలో ఎంపీడీవో కె.రమేష్, వంగలపూడిలో తహసీల్దార్ ఎస్. సత్యనారాయణ రాజు ఆధ్వర్యంలో మంగళవారం జగనన్న సురక్ష గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. జెడ్పీటీసీ చల్లమళ్ల వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ 2 సత్యం మదన్ బాబు, మండల కన్వీనర్ ఘంటా శ్రీనివాస్, కో కన్వీనర్ కరటూరి శ్రీహరిబాబు, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు పెదపాటి డాక్టర్‌బాబు, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కోండ్రపు ముత్యాలు, సర్పంచ్‌లు కొంచ అన్నపూర్ణ, గెద్దం బద్రలక్ష్మి, ఎంపిటీసి సూరెడ్డి గంగాభవాని, నాయకులు చల్లమళ్ల సుజీరాజు, కొంచ భాస్కరరావు, బొమ్మల రాంబాబు, సుంకవల్లి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.


కొమరిపాలెంలో సర్టిఫికెట్లు అందిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి


కోటపాడులో మహిళకు ధ్రువపత్రం అందిస్తున్న జెడ్పీటీసీ రాంబాబు తదితరులు


బొల్లెద్దుపాలెంలో వివరాల నమోదును పరిశీలిస్తున్న ఆర్డీవో చైత్రవర్షిణి


ముగ్గళ్లలో సర్టిఫికెట్లు అందజేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

అల్లూరి పోరాటం యువతకు ఆదర్శం

రాజానగరం: విప్లవజ్యోతి అల్లూరి సీతారామరాజును యువత ఆదర్శంగా తీసుకోవాలని ఆదికవి నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య కె.పద్మరాజు అన్నారు. అల్లూరి జయంతిని మంగళవారం యూనివర్సిటీలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, అంజలి ఘటించారు. అల్లూరి దేశభక్తి, పోరాటాలు, పట్టుదలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, డాక్టర్ ఎం.గోపాలకృష్ణ, డాక్టర్ తలారి వాసు, డాక్టర్ కేవీఎస్ వరప్రసాద్, సీఈ ఎస్.లింగారెడ్డి, పీడీ డాక్టర్ ఎ.సత్యనారాయణ పాల్గొన్నారు.

సీతానగరం: అల్లూరి సీతారామరాజు ఆశయాలు యువతకు ఆదర్శమని చినకొండేపూడి క్షత్రియ సంఘం సభ్యులు అన్నారు. ఈ గ్రామంలోని సూర్యచంద్ర స్కూల్ వద్ద గల అల్లూరి విగ్రహానికి మంగళవారం క్షత్రియ సంఘం సభ్యులు ముదునూరి రామరాజు, నంబూరి రంగరాజు, నంబూరి బాల, చేకూరి సత్యనారాయణ రాజు, చిలువూరి మణిరాజు, వడ్లమూరి టెర్లిన్‌రాజు, కోసూరి సత్యనారాయణ రాజు, గాదిరాజు సీతారామరాజు, పేరిచర్ల సుబ్బరాజు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే సీపీఐ ఎంఎల్ రాష్ట్ర కమిటీ నాయకుడు పలివెల వీరబాబు ఆధ్వర్యంలో సీతానగరం నాలుగు బొమ్మల సెంటర్‌లోని అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఘనంగా అల్లూరి జయంతి

రంగంపేట: మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిని మండలంలోని కోటపాడు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ కన్వీనర్ శివరామకృష్ణంరాజు అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు సాయిరాం, ఉపాధ్యక్షుడు భాస్కరరావు, సింగన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బిక్కవోలు: మండలంలోని రంగాపురంలో అల్లూరి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గండికోట వీరభద్రరావు అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నక్క సాయిబాబాసాగర్, నక్క వీరస్వామి, గండికోట గోవిందు, చెరుకూరి విశ్వనాథరాజు తదితరులు పాల్గొన్నారు.


రంగాపురంలో అల్లూరి విగ్రహానికి నివాళులర్పిస్తున్న సర్పంచ్ గండికోట వీరభద్రరావు


అల్లూరి చిత్రపటానికి పుష్పాంజలి ఘటిస్తున్న నన్నయ అధ్యాపకులు


సీతానగరంలో కేక్ కట్ చేస్తున్న సీపీఐ ఎంఎల్ నాయకుడు వీరబాబు తదితరులు


'జగనన్న సురక్ష'ను సద్వినియోగం చేసుకోండి

- జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు
- గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం

గోకవరం: అర్హులందరికీ సంక్షేమ పథకాలు, సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. మండలంలోని కామరాజుపేట-1, కామరాజుపేట-2 పరిధిలోని జగన్నాథపురం గ్రామాల్లో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం కామరాజుపేట-1 సచివాలయ పరిధిలో మంజూరైన 1130, జగన్నాథపురంలో 800 సర్టిఫికెట్లను లబ్ధిదారులకు ఆయన పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి బాబు, సచివాలయ మండల కన్వీనర్ దాసరి రమేష్, సీనియర్ నాయకుడు సుంకర వీరబాబు, మండల కన్వీనర్ పాటి రాంబాబు, ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి వరసాల ప్రసాద్, సర్పంచ్ అడపా వెంకట్రావు, వైస్ ఎంపీపీ మడికి మైనర్ బాబు, టౌన్ కన్వీనర్ చింతల అనిల్‌కుమార్, జాజుల ప్రసాద్, శింబోతుల శ్రీను, నరాలశెట్టి నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.


గోకవరం మండలం జగన్నాథపురంలో ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు

ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి


వైఎస్సార్ సీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణరెడ్డి

- ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి
- రామేశ్వరంలో వైఎస్సార్ సీపీలోకి భారీగా చేరికలు

పెదపూడి: రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మళ్లీ గెలిపించడానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. రామేశ్వరం గ్రామంలో మంగళవారం ఆయన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ కొటికలపూడి చినబాబు అధ్యక్షతన రామేశ్వరం, సంపర గ్రామాలకు చెందిన టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన సుమారు 120 మంది కార్యకర్తలు వైఎస్సార్ సీపీలో చేరారు. ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి వారికి కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మళ్లీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి కార్యకర్త, నాయకుడు రెట్టించిన ఉత్సాహంతో పార్టీ విజయానికి పని చేయాలన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసే వారికి సుముచిత స్థానం ఉంటుందన్నారు. కాపుల సంక్షేమానికి ప్రభుత్వం కాపు నేస్తం ద్వారా రూ.15వేలు అందజేస్తుందన్నారు. సర్పంచ్ కొటికలపూడి చినబాబు గ్రామంలో సుమారు రూ.18 కోట్లతో సీసీ రోడ్లు, డ్రెయిన్లు, తాగునీటి సౌకర్యం మొదలైన అభివృద్ధి పనులు చేపట్టడం అభినందనీయమన్నారు. చినబాబును స్ఫూర్తిగా తీసుకుని మిగిలిన గ్రామాల్లో సర్పంచులు అభివృద్ధి చేయాలని సూచించారు. కొటికలపూడి గణేష్ అధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి, సర్పంచ్ చినబాబులకు గజమాలలు వేసి సత్కరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు పేపకాయల వెంకటలక్ష్మి, అనపర్తి ఏఎంసీ చైర్మన్ సబ్బెళ్ల కృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి అద్దంకి ముక్తేశ్వరరావు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు బసవ విజయకుమారి, ఆలయ కమిటీ చైర్మన్ గంగుమళ్ల సుబ్రహ్మణ్యం, గ్రామ కన్వీనర్ గాజుల మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

వంగవీటి మోహనరంగా, ఎస్వీ రంగారావు ఆదర్శనీయులు

- ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు, యువనేత జక్కంపూడి గణేష్

గోకవరం: వంగవీటి మోహన్‌రంగ, ఎస్వీ రంగారావులు ఆదర్శనీయులని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు, వైఎస్సార్ సీపీ యువనేత జక్కంపూడి గణేష్ అన్నారు. స్థానిక వ్యవసాయశాఖ కార్యాలయం సమీపంలో ప్రధాన రహదారి చెంత కాపు యువజన సంఘం ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన వంగవీటి మోహన్‌రంగ, ఎస్వీ రంగారావు విగ్రహాలను మంగళవారం వారు ఆవిష్కరించారు. అంతకు ముందు కాపు యువజన సంఘం సభ్యులు గ్రామంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పాటంశెట్టి సూర్యచంద్ర, వివిధ పార్టీలు, వర్గాలకు చెందిన నాయకులు దాసరి తమ్మన్నదొర, గాజింగం సత్తిబాబు, దాసరి చినబాబు, జనపరెడ్డి బాబు, దాసరి రమేష్, సుంకర వీరబాబు, వరసాల ప్రసాద్, గుల్లా ఏడుకొండలు, దాసరి సతీష్‌బాబు, పాటి రాంబాబు, కర్రి సూరారెడ్డి, నరాలశెట్టి నర్సయ్య, అధిక సంఖ్యలో కాపు యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.


గోకవరంలో రంగా, ఎస్వీఆర్ విగ్రహాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చంటిబాబు, గణేష్

నిరుపేదల ఆశాజ్యోతి వంగవీటి రంగా

పెదపూడి: నిరుపేదల ఆశాజ్యోతి మాజీ ఎమ్మెల్యే, కాపు నేత వంగవీటి మోహన్ రంగా అని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి అద్దంకి ముక్తేశ్వరరావు అన్నారు. వంగవీటి రంగా జయంతి వేడుకల సందర్భంగా పుట్టకొండ గ్రామంలో స్థానిక యువకులు నూతనంగా ఏర్పాటుచేసిన రంగా విగ్రహాన్ని ముక్తేశ్వరరావు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రంగా విగ్రహానికి క్షీరాభిషేకం చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముక్తేశ్వరరావు మాట్లాడుతూ రంగా అందరివాడని, కులం, మతం, వర్గాలకు అతీతంగా పనిచేసిన నేత అని కొనియాడారు.


రంగా విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న అద్దంకి ముక్తేశ్వరరావు